ఈ వారం కథ

జీవనాడులు

— శాంతి నారాయణ

చీకటి వొడిలో రెడ్డిపల్లి ఆదమరిచి నిద్రపోతూ ఉంది. రాబోయే కొత్త వెలుతురుకు చాలా ముందుగా తొలికోళ్ళు కూతలేస్తూ స్వాగతం పలుకుతున్నాయి. గంగనికి సరిగా నిద్ర రావడంలేదు. ఉదయం జరగబోయే బిడ్డ పెళ్ళిని గురించీ, దాని యేర్పాట్లను గురించీ ఆలోచిస్తున్నాడు—

అన్నీ తన హొందాకు తగినట్లే ఉండాల. తాను మాదిగ్గేరికంతా పెద్ద మనిషిననీ ప్రెసిడెంట్ కొండారెడ్డికి పెద్ద పాలికాడనీ అంతా తనను గవురవిస్తారు. తనింట్లో యిదే మొదటి పెండ్లి. అదీగాక కాబొయ్యే అల్లుడు వొక పెద్ద వుద్యోగస్తుడు. అనంతపురం జెడ్జి కోరుట్లో గుమాస్తాగా పనిజేస్తా వుండాడు. అతగానికి టవున్లో పెద్ద పెద్దోల్లంతా బాగా తెలుసు. వాల్లంతా పెండ్లికి రావొచ్చు. మల్ల వాల్లందరికీ బాగా మర్యాద సెయ్యాలగదా. వాల్లు తమ యింట్లో బోంచేత్తారోలేదో. కాబట్టే హోటల్ రంగమ్మను వాల్లందరికీ మంచి బోజనాలు చెయ్యమని బంగపేయి బతిమాలేసరికి తల పానం తోక్కొచ్చింది.

నిన్న సాయంత్రమే పెండ్లి పందిరి సుట్టూ రంగు కాగితాలన్నీ లెస్సగా కట్టాడు సన్నకొడుకు మారెన్న యిస్కూలు పోకుండా. వాడయితే అక్క పెండ్లి బజ్జరీగా జరగల్లని బ్యాండుమేలం తెప్పించల్లని పట్టుబట్నాడు. కానీ మాదిగోల్ల పెండ్లికి బ్యాండు మేలం పట్టమని మంగ్రలామన్న కచ్చితంగా చెప్పినాడు. కొండారెడ్డీ కూడా 'అవ్రనా గంగా, యానాడూ లేంది యిప్పుడు మెదులు బెడితే యెట్లరా! ఇంత వరకూ బ్యాండు మేళంగానీ బండిమీద మెరివెనగానీ మనూర్లో మీ జనానికి లేదు. ఈ పొద్దు నువ్వు నా క్కావలసినోనివనీ పోన్లే అనీ నీకు సందిస్తే రేప్పొద్దున అంతా అదే పనిచేస్తారు... వొద్దురా వొద్దు' అని అన్నప్పుడు తన మనసు బాదపడింది. కొండారెడ్డి తన మీదుండే అభిమానంతో ఆ మాట మెత్తగా జెప్పినాడు. ఆయన మాట గూడా యినల్లగదా అనుకొని బ్యాండుమేలం కంటే సందడిగా వుంటుందని పది తప్పెట్లను యేర్పాటు జేసినాడు తాను. ఇంగ మెరివెనే ఉండేది. అదెట్ల జెయ్యల్లో యేకంతో ఎట్లనో అల్లుని వొప్పించల్ల.

పల్లెలో పెండ్లి జేసుకుంటే కులాచారాలూ అవీ యివీ వుంటాయనీ ఆ పద్దతులన్నీ తనకు నచ్చవనీ అల్లుడు చెప్పినాడు. అతగానికేం తెలుసు యిక్కడుండే ఇబ్బరదులన్నీ? కులాచారాలూ పద్దతులూ వొదులుకుంటే కులస్తులూరికే వుంటారా? పల్లె వూకరమే వుంటుందా? అయినా తానుండి అల్లుని కెట్ల యిబ్బంది కలిగిస్తడు? ఆయప్పకేదన్నా అవమానమయితే అది తనకూ అవమానమైగిదా—

ఆలోచిస్తూనే కునుకుదీశాడు గంగడు.

పెళ్లిపందిరి కింద చాలా హడావిడిగా వుంది గంగని యింటిముందు. రెడ్డికీ కరణానికీ తన అయ్యకొండారెడ్డికీ మిగతా పెద్దోళ్లందరికీ 'బియ్యం బేడలు' ఇచ్చిరావాలని కొంతమంది తప్పెట్ల సందడితో బయలుదేరారు. పట్నం నుంచీ వచ్చిన వాళ్లకిది వింతగా కనిపించింది. ఒకరిద్దరుండలేక అడగనే అడిగారిదేమిటని.

'పెద్ద కులాలవాళ్లు తమ ఇండ్లలో భోంచేయరనీ తామిచ్చే బియ్యం బ్యాళ్లు తీసుకుంటే వాళ్లు తమ ఇండ్లల్లో భోం చేసినట్లేననీ వూర్లో కొంతమంది పెద్దవాళ్లకిట్లా బియ్యం బ్యాళ్లివ్వడం తరతరాలుగా వొస్తున్న ఆచారమనీ' పెళ్లి పెద్దలు చెప్పారు. పట్నంవాళ్లు నవ్వుకున్నారు.

గంగనికింతవరకూ తనకులమంటే ఇంత తక్కువయిందని తెలీదు. పట్నంనుంచీ అల్లుని స్నేహితులు చాలామంది వొస్తున్నారని తెలిసి వాళ్లంతా కూర్చోడానికని స్కూల్లో వున్నకుర్చీలూ బెంచీలూ ఇవ్వమని హెడ్మాష్టర్ని అడిగాడు. మొన్ననే ఈడిగ రంగప్ప తన బిడ్డ పెళ్ళికని స్కూల్ బెంచీలూ కుర్చీలూ అన్నీ తీసుకుపోవడం గంగడు చూశాడు. ఒక రంగప్పేకాదు వూళ్లో తెల్లబట్టలేసుకొని తిరిగే ప్రతివాడూ తమ కార్యక్రమాలకు స్కూల్ బెంచీలూ, కుర్చీలూ వాడుకోవడం గంగనికి బాగా తెలుసు. అందుకే తానూ అడిగాడు. హెడ్మాష్టర్ కులప్రసక్తి తెచ్చి నిరాకరించాడు. గంగనికి వొళ్ళు మండింది. గట్టిగా నోరు చేశాడు. అతని వాలకం చూసి హెడ్మాష్టర్ తనకేమీ తెలీదని స్కూల్ కమిటీ ప్రెసిడెంట్ చెప్పితే ఇవ్వడానికి తన కభ్యంతరం లేదనీ తప్పుకున్నాడు. గంగడు నేరుగా స్కూల్ కమిటీ ప్రెసిడెంట్ రామప్పచౌదరి దగ్గరికెళ్లాడు. చౌదరి గొణిగాడు. గంగనికి అహం దెబ్బతింది. తానూ గ్రామ పంచాయతీకి వొక వార్డు మెంబర్నన్న విషయం అతన్ని రెచ్చగొట్టింది. అతని వాలకం చూసి రామప్ప చౌదరి మెత్తబడ్డాడు. 'అదికాదురా గంగా, మిగతా పెద్ద వాళ్లందర్నీ అడిగి చూడు. మీ ఇండ్లవాళ్లకెప్పుడూ స్కూల్ బెంచీలూ, కుర్చీలూ ఇవ్వలేదు... ఇది ఆఫీసర్లకుతెలిస్తే బాగుండదేమో' అని దాటుకున్నాడు.

"అవున్లేండయ్యా. మేం మనుసులమైతే గదా! మీరేం జేసినా ఆఫీసర్లకు నచ్చుతుంది. మా దగ్గిరకొచ్చేసరికి యిబ్బందులన్నీ..." అంటూ బాధగా వెళ్లిపోయాడు గంగడు.

ఇట్లా జరుగుతుందని గంగడూహించలేదు. స్కూల్లో బెంచీలున్నాయి కదా. మళ్లీ పట్నం నుంచి బాడుగ కుర్చీలు తెప్పించడం అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టడం ఎందుకనుకున్నాడు. తీరా చూస్తే పరిస్థితి ఎదురు తిరిగింది. ఇపుడే ఆలోచించినా ప్రయోజనం లేదనుకొని తమ హరిజనవాడ స్కూల్లో ఉన్న పొడుగాటి చెక్కపలకల్ని తెప్పించి పందిట్లో వేయించాడు.



చుట్టు పక్కలున్న వాళ్ల మంచాలు పదికి పైగా తెప్పించి వాటి మీద పెద్ద కంబళ్ళు పరిపించాడు. అల్లుని పక్కకు పిలిచి ఉన్న విషయం తెలిపి సర్దుకొని పొమ్మని ప్రాధేయపూర్వకంగా అడిగాడు. అల్లుడు కుళ్ళాయప్ప పరిస్థితినర్థం చేసుకున్నాడు.

పెళ్ళి అయిపోయింది. కుళ్ళాయప్ప మిత్రులూ, తోటి ఉద్యోగులందరూ గంగడు చూపిన గౌరవానికి సంతోషపడి తమకోసం ప్రత్యేకంగా చక్కని భోజనం ఏర్పాటు చేసినందుకు అతన్ని అభినందించారు జడ్జీ, తాసిల్దార్, ఇన్స్పెక్టర్ మొదలైనవాళ్లంతా పంపిన పెళ్ళి కానుకల్ని చూసి మురిసిపోయాడు గంగడు. తన అల్లుడు చాలా పలుకుబడి కలవాడని గర్వంగా బంధువులందరికీ తెలిపి పొంగిపోయాడు.

సాయంకాలం నాలుగు గంటలు కావొస్తూ ఉంది. పందిరి పక్కన మళ్లీ తప్పెట్లు మోగుతూ ఉంటే కారణమడిగాడు కుళ్ళాయప్ప. "కొత్తగా పెండ్లయిన దంపతులిద్దరూ రెడ్డీ, కరణం, ప్రెసిడెంటిండ్లకు పొయ్యి వాళ్ల కాళ్లకు నమస్కారం చెయ్యడం, వాళ్ళేదన్నా యినామిత్తే తీసుకోడం మన ఇండ్లలో ఆచారమప్పా" అని గంగడు చెప్పాడు.

కుళ్ళాయప్పకు ఆ పద్దతేం నచ్చలేదు. పైగా యెవరెవరికాళ్లో పట్టుకోవడం తనకేం ఖర్మ అనుకొని "ఇవన్నీ పాత పద్దతులు మామా. మనం వీటిని గౌరవించినన్నాళ్ళూ అవి ఇట్లే ఉంటాయి. ఇలా మనం ఉన్నంతకాలమూ వాళ్ళు మనల్ని తక్కువగా చూస్తానే వుంటారు. మనవల్ల అంతగౌరవం పొందేవాళ్లు మరి కనీసం మన మీద కొంచెమైనా సానుభూతి చూపినారా? శుభకార్యంకోసం స్కూల్లో వుండే బెంచీలూ, కుర్చీలూ అడిగితే ఇవ్వడానికసహ్యించుకున్న వాళ్ళు మనల్ని ఎంత నీచంగా చూస్తున్నారో తెలుసా మామా? అట్లాంటి వాళ్ళ కాళ్ళెందుకు పట్టుకోవల్ల? పైగా వాళ్ళిచ్చే ఇనాములు ప్రేమతోకాదు, వాళ్ల పెద్దరికాన్ని చాటుకోడానికే. ఇదెంత అసహ్యం మామా! దయచేసి నన్ను బలవంతం చెయ్యకండి. నేను రాలేను" అంటూ ఖచ్చితంగా చెప్పాడు కుళ్ళాయప్ప.

గంగనికి అల్లుడు చెప్పినదంతా నిజమే అనిపించింది. మరేం మాట్లాడకుండా 'సరే నీ ఇట్టమప్పా' అన్నాడు. పక్కనే వున్న తలారి దురగన్నా, ఎట్టి వీరన్నా వాళ్ళూ వీళ్ళూ "అదేందిరా గంగా, నీకేమన్నా బుద్దుందా లేదా? ఆపిల్లోడేందో తెలిసో తెలీకో మాట్లాడితే దానికి నువ్వొకొట్టడమేనా? పల్లెలోని యెవారాలు ఆ పిల్లోనికేం దెలుసు? పెండ్లయితానే మొగుడూ పెండ్లామూ పొయ్ పెద్దోలందరికీ కాల్లకు మొక్కిరావడం మన మామూలు పద్దతి. ఇది మా పిల్లప్పట్నుండీ సూత్రాండామప్పా. ఈ పొద్దు మానుకుంటే పెద్దోల్లేమనుకోరూ? మనమంతా వాల్ల కింద బతికేవాల్లం. రొంతాలోసించుకో" అని వొక్కసారిగా హెచ్చరించారు.

గంగనికి యేం చేయాలో దిక్కుతోచలేదు. వాళ్ళు చెప్పిందీ నిజమే అనిపించింది. కానీ యెవరి మాట వినడం? అల్లుడేమో రానంటాడు. వీళ్ళేమో ఇది మంచిది కాదంటారు. నిజానికి జరగాల్సిన మామూలు జరక్కపోతే కష్టమే మరి. ప్రతి రోజూ ప్రొద్దున లేవగానే వాళ్ల ఇండ్లకు పోక తప్పదు. అట్లాంటి వాళ్లతో ఎదురు పెట్టుకుంటే మంచిదికాదు. ఈ జీవితం వొకనాటిదా రెన్నాళ్ళదా' ఆలోచించాడు గంగడు. అల్లుని చేయిపట్టుకొని "అది గాదప్పా.. పల్లెటూర్లో వుండే ఇబ్బందులు నీకు తెలీవు. వాల్లపంచన బతికేవాల్లం మేము. ఈ పొద్దు జరగాల్సిన మామూలు తప్పిస్తే ఏం బాగుంటుంది. యెట్లనో రొంతోర్చుకోవల్లప్పా" అని బ్రతిమాలాడు. కుళ్ళాయప్ప వాళ్ళ ఇబ్బందుల్ని అర్థం చేసుకున్నాడు. పైగా తాను చాలా ఇష్టపడి ఆ పెళ్ళి చేసుకుంటున్నాడు. తన జీవితంలోకి ప్రవేశించిన తన అర్ధాంగి మల్లమ్మ తన కులంలో మరెక్కడా కనిపించనంతటి చదువూ సంస్కారం అందం చందం కలిగిన అపురూపవతి. అలాంటిది తనను పక్కకు పిల్చి కులం పెద్దల మనసు నొప్పించకండని చెప్పేసరికి కుళ్ళాయప్ప సరేనన్నాడు.

తప్పెట్లు మోగాయి. పెళ్ళికొడుకు సూట్ వేసుకున్నాడు. అతనికి తగినట్లే అందాలొలుకుతూ పెళ్ళికూతరు మల్లమ్మ. వూరేగింపుగా బయలుదేరారు మొదటగా కొండారెడ్డి యింటికి.

కొండారెడ్డి యిల్లు వూరి చివరగావున్న మేడ. బజారు గుండా వెళితే దగ్గరే. కానీ తప్పెట్లు హరిజనవాడ నుంచీ వూరి వెనకున్న కక్కసు దొడ్డిదారివైపు నడిచాయి. వియ్యంకుల ఆడవాళ్ళు "ఇట్లా యెక్కడికి" అని అడిగారు. "నడిబజార్లో మనం వూరేగింపుగా పోగూడదమ్మా" అని పెళ్లి కూతురు తల్లి చెప్పింది. అది విన్న కుళ్ళాయప్ప మనసు చివుక్కుమంది. తానూ వొక పల్లెటూరివాడే. కానీ తనకులం వాళ్లమీద ఇంత దౌర్జన్యం తానెక్కడా వినలేదు. కారంచేడూ, పదిరికుప్పం సంఘటనలుకూడా ఇంత నీచంగా వుండవేమో. కులం పేరుతో పెద్దవాళ్లయిన వారికి నమస్కారం చెయ్యడానికి దొడ్డిదారెంట పోవడం, పైగా అది పెద్ద కులాలవాళ్ల ఆడవాళ్ళ కక్కసు దొడ్డిదారికావడం. అతనికి అసహ్యమేసింది. నేనేమిరా ఆ దారి వెంట రానన్నాడు. పక్కనున్న మల్లమ్మ కూడా అతన్ని సమర్థించింది. కుళ్ళాయప్ప తన పక్కనున్న పెద్దలు చేస్తున్న పనిలోని నీచత్వాన్ని ఎత్తి చూపి వాళ్ల నోళ్ళు మూయించాడు. అందరికీ అతని మాటలవల్ల రక్తం కాస్త వేడెక్కింది "అవున్రా, పెద్దోల్లకు నమస్కారం చెయ్యడానిక్కూడా కక్కసు దొడ్డిదారెంటనే యెందుకు పోవల్ల?" అని ప్రశ్నలు వేసుకున్నారు. బజారుగుండానే పోదామన్నారు. తప్పెట్లు కొత్త శబ్దంతో బజారు మార్గం పట్టాయి.

బజార్లో ఎల్లమ్మ కట్టమీద వేపచెట్టు కింద ప్రెసిడెంటు తమ్ముడూ, ఇంకా ముగ్గురు నలుగురు కూర్చొని లోకాభిరామాయణం మాట్లాడుతున్నారు. తప్పెట్ల శబ్దమూ బజార్లో ఊరేగింపుగా వొస్తున్న గంగని ఆర్భాటమూ చూసి ప్రెసిడెంటు తమ్ముడు వెంకటరెడ్డి సహించలేకపోయాడు. తటాలున ఎల్లమ్మకట్ట దిగి గట్టిగా గద్దించాడు. తప్పెట్ల శబ్దం నిలిచిపోయింది.

"యేరా గంగా. యానాడూ లేని మామూలు ఈ పొద్దు నువ్వు కొత్తగా పెడతాండావే. యానాడన్నా సూసినావేంరా మాదిగ నాయాళ్ళు ఈ వూర్లో బజారుగుండా వూరేగడం? మేం వూరికే వుండేకొద్దీ కండ్లు నెత్తికెక్కుతుండాయిరా మీకూ! సన్నజాతి సన్నరకంగానే వుండల్లగానీ మరీ ఇంత మిడిసిపాటు పనికిరాదురా" అని తీవ్రంగా మందలించాడు వెంకటరెడ్డి.

కుళ్ళాయప్ప నరనరమూ ఆవేశంతో పొంగిపోయింది. అతన్ని ముందుకు లాగి తందామా అనిపించింది. అతని ఆవేశాన్ని చూసి గంగడు ముందుకొచ్చి అల్లుని చేయిపట్టుకొని వెంకట్రెడ్డివైపు ప్రశాంతంగా చూస్తూ "పెద్దరెడ్డిగారికి నమస్కారం చెయ్యడానికని పోతాండామయ్యా. మా దోవంతా శానా గాలీ గాబరాగా వుంటే పట్నమానవల్లుడు బాధపడతాడని ఇట్లా పోతాండామయ్యా అంతే" అని వొంగి వినయంగా చెప్పాడు.

"యేం నీ పట్నమానవల్లునికి కొమ్ములొచ్చినాయా? ఈ పొద్దు నమస్కారానికంటారు. రేప్పొద్దన మెరివినే చేసుకుంటార్రా... వూరికే యెనక్కి పొండోయ్! యాట్నుండీ రావల్లో ఆట్నుండే రాడం నేర్చుకోండి. ఇనాముల కోసం యేమేమి యేసకాలేత్తారో బడవనాయాళ్ళు" అంటూ వెంకట్రెడ్డి చాలా కటువుగా అన్నాడు. ఆ మాటల్తో అందరి అహమూ దెబ్బతినింది.

"ఏమిటండీ. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారే, ఏం, ముష్టివాళ్ళమనుకున్నారా? మీ వెధవ ఇనాములు బోడిగానిక్కావల్లా? మర్యాదగా మాట్లాడి మర్యాద పెంచుకోవడం నేర్చుకోండి" అని కుళ్ళాయప్ప యెదిరించాడు.

"యేందోయ్, బొలే మాట్లాడుతుండావ్? కండ్లు కానస్తాండాయాలేదా? యెవుడనుకుండావ్ జాగర్త. నీ బ్రమెకలిరిపిత్తాను... యెదవ నాయలా" అంటూ వెంకట్రెడ్డి గుడ్లిరిమాడు. దాంతో యెదురుగా ఉన్న గంగని గుంపులో చీమూ రక్తమూ 'మీలో మేమున్నా'మన్నాయేమో, గంగడు ముందుకొచ్చాడు. అతని వెనక తలారి దురగడూ మరో పదిమంది ముందుకొచ్చారు. అందరూ వొక్కసారిగా 'యేం దయ్యోవ్, శానా మాట్లాడతాండావే, నీ యినాముల బోసడాగానికి కావల్లనుకుండావా? యేందో పెద్దోల్లని యెంత తగ్గి మాట్లాడినా మీదిశానా జంపయిందే. యేంది కత?... ఈ బజారు నీ సొత్తనుకుండావా? అడ్డమురా, సూతువు... పదండ్రా పదండి. ఈయన్తోనేమి మూడుగాసులోస్తా" అంటూ ముందుకు నడిచారు. తప్పెట్లు విజయగర్వంతో మోగుతూ ముందుకు సాగిపోయాయి.

వెంకట్రెడ్డి పరువం దెబ్బతినింది. రెపరెపా ముందుకు నడిచాడు. పక్కనున్నవాళ్ళు 'అంతా కలికాలమప్పా. ల్యాకుంటే ఆ దురిగ్గాడుకూడా అంత యిదిగా మాట్లాడతా?' అని పరస్పరం మాట్లాడుకున్నారు.

(మిగతా 12వ పేజీలో)

వర్గంవారు సమాధానమిస్తున్నట్లుగా ఈ ఇంటర్వ్యూలను ఎడిటింగ్ చేయటంతో చిత్రం ఎంతో పకడ్బందీగా రూపొందింది. యు.పి. ముఖ్యమంత్రి ములాయం సింగ్‌ను కూడా ఇంటర్వ్యూ చేద్దామని దర్శకులు యత్నించారు. గాని ఆయన ఇంటర్వ్యూ ఇవ్వడానికి తిరస్కరించారు. ఈ వివాదాన్ని చారిత్రక నేపథ్యంలో మతపరమైన, చట్టపరమైన, పురాతత్వ శాస్త్రపరమైన కోణాల నుంచి పరిశీలించామని, ఈ వివాదంలో ప్రజల నమ్మకాలు, నాయకుల అబద్ధాలు, వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాలను ఎండగట్టడానికే ఈ చిత్రం రూపొందించామని నారంగ్ అంటున్నారు. అయోధ్యలో ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎంతో ధైర్యసాహసాలతో ఎన్నో కష్టనష్టాల కోర్చి ఆమె ఈ చిత్రాన్ని నిర్మించారు. అయోధ్యలో కరసేవ సందర్భంగా జరిగిన సంఘటనల్ని ఆమె బుర్ఖా ధరించి, రహస్యంగా తీయగలిగారు. తిండీతిప్పలు లేకుండా 48 గంటలపాటు ఉండవలిసి వచ్చినా ఆమె జంకలేదు. ఈ సందర్భంగా 1.8 లక్షలమందిని అరెస్టు చేశారని, ఇది ప్రపంచరికార్డు అని ఆమె చెబుతున్నారు. 'ఈ వివాదంపై ఒక వీడియోచిత్రం చాలదు. దీనిపై ఎన్నో డాక్యుమెంటరీలు రావాలి. ఈ చిత్రం చూసిన వారెవరైనా ఈ వివాదంపై ఒక హేతుబద్ధమైన అభిప్రాయానికి రాగలిగితే, నా ప్రయత్నం సఫలమైనట్లే' అని నారంగ్ అంటున్నారు.

ఈ వివాదాస్పద సమస్యలపై ఓ డాక్యుమెంటరీ చిత్రం నిర్మించాలని మీకెందుకు అన్పించింది అని అడిగితే, ఈ సమస్య మరింత జటిలం కాకుండా ఈ దేశ పౌరుల్లో ఒకరిగా ఏదో ఒకటి చేయాలన్పించిందనీ, రాజకీయ నాయకుల బాధ్యతారాహిత్యం వల్ల దేశంలోని వివిధవర్గాల మధ్య విభేదాలు తలెత్తాయనీ, మతపరమైన విషయాల్లో ప్రభుత్వజోక్యం మన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని ఆమె ఆవేశంగా అంటారు.

ఢిల్లీలో జన్మించిన నారంగ్ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత కాలిఫోర్నియా యూనివర్సిటీలో మాస్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ చేశారు. ఆ తర్వాత శాన్‌ఫ్రాన్సిస్కో టి.వి. రెండో ఛానెల్‌లో అసిస్టెంట్ న్యూస్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. ఆ తర్వాత లండన్ వెళ్లి అక్కడి భారతీయ మహిళలపై 'లోన్లీ వాయిసెస్' అనే డాక్యుమెంటరీని నిర్మించారు. బి.బి.సి ఛానెల్ ఫోర్‌కు ఒక చిత్రం నిర్మించారు. 1988 నుంచీ ఆమె ఢిల్లీలో ఉంటూ కొన్ని పెద్ద పెద్ద సంస్థలకు కార్పొరేట్ చిత్రాలు నిర్మించిపెట్టారు. ఆ మధ్య అప్పుడప్పుడూ ఢిల్లీ దూరదర్శన్‌లో ఉదయం ఆంగ్లవార్తలు చదివేవారు. ఇటీవల ఆమె తెహ్రీ డ్యాం వివాదంపై కూడా ఒక డాక్యుమెంటరీ చిత్రం నిర్మించారు. అయోధ్య వివాదంపై చిత్రం తీయటానికి ముందు కొంత రీసెర్చి కూడా చేశారు. మృదులా ములస్తీ, గోపా సభర్వాల్ అనే ఇద్దరు యువతులు ఆమెకు రీసెర్చిలో సహకరించారు. అమెరికా, ఇంగ్లండ్‌లలో పనిచేసి ఇప్పుడు ఢిల్లీలోనే స్థిరపడిన నారంగ్ తనను కదిలించిన, కలచివేసిన ఘటనలపై భవిష్యత్తులో డాక్యుమెంటరీలు నిర్మించాలనుకుంటున్నారు. అయోధ్య డాక్యుమెంటరీని విడుదల చేయడానికి ఎవరూ ముందుకు రాకపోతేనే ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేయాలనుకుంటున్నారు. సో హాట్సాఫ్ టు నారంగ్.

—ఏ. రామారావు

జీవనాడులు

2/6/91

(10వ పేజీ తరువాయి)

తమ్ముడు చెప్పినదంతా విని రెచ్చిపోయాడు కొండారెడ్డి. వీళ్లనిలాగే వొదిలేస్తే తమ పరువు మాసిపోతుందనుకున్నాడు. వరండాలో 'జగితిమీద' మవునంగా కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు.

నమస్కారం చేయడానికని గంగనివెనకాలే వొచ్చిన కుళ్ళాయప్ప దంపతుల్ని చూస్తూ "మాకేం నమస్కారం చెయ్యాల్సిన పనిలేదు. వూరికే వెనక్కి తిరిగిపోండి... ఏమేవ్, వాళ్లకో పదిరూపాలిచ్చిపంపు. అట్లే నీదేదయినా పాత చీరుంటే ఆ పిల్లకివ్వు" అని యెగతాళిగా భార్యకు చెప్పాడు కొండారెడ్డి. ఆ మాటల్లోని దర్పాన్ని చూసి కుళ్ళాయప్ప సహించలేకపోడు. "మేం పగటి వేషగాళ్లంకాదండీ, మీరిచ్చే ఇనాములూ, పాత బట్టలూ తీసుకోడానికీ... ఏదో మా వాళ్ల దృష్టిలో మీరు పెద్దవాళ్లనీ, వాళ్ల తృప్తికోసం మీకు నమస్కారం చేద్దామనీ వచ్చాం. దీవించడానికి బదులు మీరింత



నీచంగా ప్రవర్తిస్తారని అనుకోలేదు... వెళ్ళొస్తాం" అని మరో మాటకు అవకాశంకూడా ఇవ్వకుండా తన భార్య మల్లమ్మతోపాటు బిరబిరా బయటికి వెళ్ళిపోయాడు.

ఇలా జరుగుతుందని గంగడూహించలేదు. మామూలుగా అయితే కొండారెడ్డి భార్య ఇట్లా వచ్చిన పెళ్ళి కూతురుకు పసుపుకుంకుమతోపాటు కొత్త రవిక బట్ట ఇచ్చి పంపేది. ఈరోజు కథ తారు మారైంది.

గంగని మనస్సు ఆందోళన చెందసాగింది. ఒకవైపు తన యజమాని, మరో వైపు తన అల్లుడు. తనను ప్రేమగా చూసే రెడ్డి ఈ రోజిలా చేస్తాడని తానూహించలేదు. అయినా వాళ్ళేం చేసినా చెల్లుతుంది. కానీ అల్లునికిది అవమానమే. తన మూలాన తన బిడ్డ జీవితమేమవుతుందో... అనుకుంటూ అందరితోపాటు తానూ వెనుదిరిగి పోయాడు గంగడు. అపుడు రెడ్డికి క్షమాపణ చెప్పుకోవాలనిపించినా ఆ వాతావరణం చెప్పనివ్వలేదు.

అల్లుని మవునాన్ని చూసి కాళ్ళుకాలిన పిల్లిలా అయిపోయాడు గంగడు. హరిజనవాడలో ఉన్న పెద్దలంతా ఆడకూడారు. "ఎంత పెద్దోళ్ళయితే మాత్తరం ఇంటి ముందుకొచ్చిన, అదీ పసుబ్బట్టలతో వచ్చిన వాళ్ళను ఇట్లా అవమానిత్తారా? ఏం తప్పుపని చేసినామనీ" అని అందరూ కొండారెడ్డిని అసహ్యించుకున్నారు.

మరుసటిరోజు మధ్యాహ్నం కావొచ్చింది. ఎండ చాలా తీవ్రంగావుంది. ఊరి బయటున్న మంచి నీళ్ల బావి దగ్గరికి కడవలు తీసు కెళ్ళిన మారెక్కా, దురగమ్మా, గంగమ్మా అందరూ వెనుదిరిగి వచ్చారు. విషయం తెలిసిన గంగడు బాధపడ్డాడు.

"అరిజనుల మంచినీళ్ల బాయికని గవుర్మెంటోల్లిచ్చిన దుడ్లతో ఆ ముదనట్టపు నా కొడుకులు వాల్లిండ్ల దెగ్గిర బాయి తొక్కని మీకు కూలాయి లేయిత్తామని అంతదంకా మా తోట్లో వుండే బాయిలో నీల్లు తెచ్చుకోండని సెప్పి ఈ పొద్దు నీల్లెత్తకపోద్దంటే ఈల్ల వుచ్చలుగినా తాగల్లా? మెత్తమెత్తగుంటే ఈల్లది శానా జోరయింది" అంటూ దురగడు నోరు చేశాడు.

వీధిలో ఉండే పెద్దలందరూ గంగని పెళ్ళి పందిట్లో గుమిగూడారు. రకరకాలుగా మాట్లాడారు. గంగని మాట ప్రకారం అందరూ ఇళ్ళకెళ్ళి భోజనాలు ముగించుకొని చీకటి పడగానే మళ్లీ సమావేశమయ్యారు.

రెండేండ్లకిందట చిన్నెడ్డికొడుకు తన బిడ్డకు చేసిన అన్యాయం గురించి ఈరన్న ప్రస్తావించాడు. దాంతో వాతావరణం వేడెక్కింది. సంభాషణ పోనుపోను తీవ్రమైంది.

రెడ్డిపల్లె చీకటి వొడిలో ఆదమరిసి నిద్రపోతూ ఉందేమో కానీ హరిజనవాడలో ఇంకా దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. పెళ్ళి పందిట్లోని కంబడీమీద ఆ వీధి వాళ్ల భవిష్యత్తు కొత్తబట్టలు తొడుక్కుంటూ వుంది.

గంగడు బీడీ నోట్లో పెట్టుకొని అగ్గిపుల్లగీశాడు. ఆ అగ్గిపుల్ల వెలుతురు శబ్దంలో తొలికోడి కూతలు కలిసిపోయాయి. అతని ఆలోచనలు మెలకువగా కోడికూతలతోపాటు హరిజనవాడ చుట్టూ అలుముకొంటున్నాయి.

కొన్నేళ్ళుగా ఆ పల్లెలో తమ బతుకులెలా తొక్కివేయబడ్డాయో కళ్ళముందగుపించింది. తమను తాము ఎంత తగ్గించుకొంటూ వచ్చినా వాళ్ళు తమనెలా తొక్కి పెడుతూ వచ్చారో, పరిస్థితి ఎలా అదుపు తప్పుతూవచ్చిందో కళ్ళముందు పదేపదే కనిపించసాగింది. అల్లునికి గల అభిమానం, అతనికి జరిగిన అవమానం గుర్తుకొచ్చేసరికి హృదయం వేడెక్కిపోయింది. బిడ్డా అల్లుడూ టవున్నుంచీ వచ్చిన బంధువులందరూ ఉదయమే పట్నానికి వెళ్ళిపోవడం మంచిదే అయింది. లేకుంటే ఎంత అవమానం జరిగేది?

గంగడు ఆలోచనల్లోనుంచి పందిరికిందకొచ్చాడు. అతని పెదవులు కదిలాయి. అందరూ వొకనిర్ణయానికొచ్చారు.

గంగడు ఆరిపోయిన బీడీని మళ్లీ అంటించాడు. ఆ వెలుగులో అతని పాత ముఖాన్ని పోల్చుకోవడం కష్టమే.

నవలామణుల చరితం 'నారీశక్తి'!

యాభైరెండు ఎపిసోడ్ల టి.వి సీరియల్ 'నారీశక్తి' అతి తొందరలోనే ప్రసారం కాబోతున్నది. నారీలోకానికే గర్వకారణమైన ఈ సీరియల్‌లో 20 మంది సుప్రసిద్ధ మహిళామణుల జీవిత విశేషాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సీరియల్ కథా రచయిత డా. ఎం.ఆర్.కె.శర్మ 'పద్మేశ్' ఎందరో చరిత్రకారుల సహాయంతో ఈ కథకు సంబంధించిన పరిశోధనను గత మూడు సంవత్సరాలుగా కొనసాగిస్తున్నాడు.

ఆది బ్రహ్మ అందరికంటే ముందు ఈ సృష్టి నిర్మాణానికి సంబంధించిన పథకాన్ని రూపొందించాడు. ఈ సృష్టి నిర్మాణానికే ఆయన 'త్రిదేవ్' అవతారమెత్తాడు. ఫలితంగానే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అవతారాలు వెలిశాయి.

ఆది బ్రహ్మ 'త్రిదేవ్'కు రకరకాల పనులని అప్పజె

ప్పాడు. పోతే బ్రహ్మకు, సృష్టికి సంబంధించిన విషయం తెలుపడమైంది. బ్రహ్మ ఈ సృష్టిని ఎప్పుడూ నిలకడగా ఉండేలా చెయ్యడానికి విభిన్న గ్రహాలను సృష్టించాడు. ఇక వీటికి శక్తిని ప్రసాదించి వీటి మధ్య సమన్వయం సాధించే కృషిని కూడా చేశాడు.

బ్రహ్మ ఈ గ్రహాల్లోనే జీవ జంతువులను సృష్టించాడు. ఈ జీవ జాలాల రక్షణాభారాన్ని విష్ణువుకు అప్పగించాడు. ఇక సంహార భారాన్ని శివునికి అప్పచెప్పాడు. అలా సృష్టి సమతుల్యంగా కొనసాగేలా చేశాడు. ఇలా ఈ ముగ్గురూ దేవతల అవతారమెత్తి తమతమ పనుల్లో లీనమైపోయారు.

ప్రాణుల్లోకి వస్తే మొట్టమొదట జలచరాలు వస్తాయి. తరువాత భూమిపై ప్రాణులు. కాగా మానవుని ఉనికి చివరగా వచ్చింది. బ్రహ్మ మను రూపాన్ని తయారు చేశాడు. నారీ రూపంలో బ్రహ్మ శ్రుతిగా అవతరింపజేశాడు. ఈ శ్రుతియే బ్రహ్మ కూతురు. మనుశ్రుతిలతోనే మానవ జాతి విస్తరించిపోయింది. ఇప్పటివరకూ నాలుగు ఎపిసోడ్‌లపైనే నిర్మించారు.

ఇందులో బ్రహ్మ పాత్రను సుధీర్ దల్వీ పోషించాడు. విష్ణు పాత్రను గజేంద్రచౌహాన్ పోషించాడు. శివుని పాత్రను చరణ్‌దేవ్ పోషించాడు.

—ఎ. పండరినాథ్